# 18 సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వ వసంతంలోకి ...

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

3 మార్చి 2025 | సోమవారం | పేజీలు : 8


## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ముదిరాజ్ సంఘం నాయకులు

**బొంరాస్‌పేట్, మార్చి 2 (మేజర్ న్యూస్):** దుద్యాల, బొంరాస్‌పేట్ మండలాల ముదిరాజ్ సంఘం నాయకులు ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిశారు. మెట్లకుంట మాజీ ఎంపీటీసీ నర్సిములునాయుడు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి బంజార భవనం పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని ముదిరాజ్ భవనానికి కేటాయించి నిధులు మంజూర్ చేయాలని కోరారు. అదే విధంగా బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించినట్లు ముదిరాజ్ సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహంతీపూర్ మాజీ సర్పంచ్ మహిపాల్, పీఏసీఎస్ డైరెక్టర్ క్రిష్ణ, పోలెపల్లి ఎల్లమ్మ ఆలయ చైర్మన్, జయరాములు, మెరుగు వెంకటయ్య, అంజిలయ్య, అనంతయ్య, నర్సిములు పాల్గొన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డితో ముదిరాజ్ సంఘం నాయకులు

## ప్రభుత్వ భూమిలోకి

# అక్రమ దారులు

- ప్రభుత్వ భూమిలో సిమెంట్ కడ్డీలను తొలగించకుండా నిర్లక్ష్యం చేసిన ఎమ్మార్వో ఆర్ఐలపై చర్యలు తీసుకోవాలి
- సిపిఎం కార్యదర్శి బుగ్గప్ప



3 లో

యాలాల్ మేజర్ న్యూస్ (మార్చ్ 02):



కళాశాల స్లాబ్ నిర్మాణ కార్యక్రమంలో శ్రమదానం చేస్తున్న ఎమ్మెల్యే

# మంచి కార్యక్రమాలు చరిత్రలో సజీవం

- అందరి సహకారంతోనే కళాశాల భవన నిర్మాణం
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


**షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 02) :** సమాజంలో మనం చేసే మంచి కార్యక్రమాలు చరిత్రలో సజీవంగా నిలిచిపోతాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృతనిశ్చయంతో దాతల సహకారంతో ప్రారంభించిన ప్రభుత్వ కళాశాల భవన నిర్మాణంలో మొదటి స్లాబ్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద పిల్లలు మిగతా 3లో

## కేవలం ఒక వర్గం

# మెప్పు కోసమే

## పరీక్ష సమయం మార్చిన సిఎం రేవంత్

- బిజెపి మహేశ్వరం ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్



8 లో

బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 02):

## గుర్రపు డెక్కతో స్థానికులకు

# తీవ్ర దోమల బెడదా..



**మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 2):** గుర్రెపు డెక్కతో స్థానికులకు దోమల బెడద ఎక్కువగా ఉందని వెంటనే దానిని తీసివేసి ప్రజలను కాపాడాలని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమర్‌ని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి కొరారు. ఆదివారం మణికొండ మున్సిపల్‌లోని నెక్నాంపూర్ చెరువును మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పరిశీలించారు. గుర్రెపుడెక్క మిషన్‌ను పరిశీలించి త్వరగా పనులు ప్రారంభించి ప్రజల ప్రాణాలను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్‌స్వామి, శంకరసింగ్, వేణు, రాజేశ్, రవికాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఇష్టారాజ్యంగా...

# ఇటుక బట్టీలు

- పాఠశాల, నివాస గృహాలు, రహదారుల పక్కనే తయారీ
- ప్రభుత్వ పన్ను కట్టని బట్టీల యజమానులు
- సాగు భూములను వ్యవసాయేతర పనులకు వినియోగం
- సమస్యల్లో పలు గ్రామాల ప్రజలు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 2) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఆయా మండలాలలో నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీల వ్యాపారం జోరుగా కొనసాగుతోంది. ఎండాకాలం సమీపించడంతో ఇప్పటి నుండే ఇటుకల వ్యాపారం మొదలైంది. ఇతర రాష్ట్రాల నుండి కూలీలను తీసుకువచ్చి, కనీస నిబంధనలు పాటించకుండా యథేచ్ఛగా వ్యాపారం కొనసాగించడం మిగతా 3లో

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**- టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్,**

**ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు**

హయత్ నగర్, మేజర్ న్యూస్‌: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు అన్నారు. ఆదివారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ శాఖ మహిళా విభాగం ఆధ్వర్యంలో వైభవంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగోల్ లోని పీబీఆర్ కన్వెన్షన్ హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నభూతో నా భవిష్యత్ అన్నట్లుగా సుమారు 10,000 మంది మహిళలు పాల్గొని ఎంతో ఆనందించారు. ఉచిత తంబోల ఆరు రౌండ్స్ లో, 108 లక్కీ డిప్స్ లో ఏదో ఒక గిఫ్ట్ పట్టుకెళ్లాలనే సంకల్పంతో వచ్చామని చాల ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం భోజనాలు చేశారు. కార్యక్రమానికి గౌరవ జస్టిస్ హైకోర్టు ఫర్ ది తెలంగాణ స్టేట్ ఆఫ్ హైదరాబాద్ సురపల్లి నందా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలు రాజకీయ రంగంలో రాణిస్తూ, పదవులు స్వీకరించాలని ఆకాంక్షించారు. అనంతరం ఉప్పల శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ న్యూఢిల్లీ ప్రెసిడెంట్ శ్రీ అశోక్ అగర్వాల్,, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ న్యూఢిల్లీ సలహా కమిటీ చైర్మన్ గంజి రాజమౌళి గుప్తా, ఆర్యవైశ్య సంఘాల నాయకులు, నాయకామణులు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తాం

హయత్ నగర్, మేజర్ న్యూస్‌: హయత్ నగర్ డివిజన్లోని మహేశ్వరి కాలనీవాసుల విజ్ఞప్తి ఆదివారం కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీవాసులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలోని సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై వివరాలను కాలనీవాసులు అడిగి తెలుసుకున్నారు. కాలనీ వాసులు తమ కాలనీలో పూర్తిస్థాయిలో భూగర్భ డ్రైనేజీ సదుపాయం లేకపోవడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ దుర్వాసనతో కాలనీవాసులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. కార్పొరేటర్ స్పందించి సంబంధిత అధికారులకు మహేశ్వరి కాలనీవాసుల సమస్యలను వివరించి వీలైనంత త్వరగా భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్స్ సదుపాయం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో కాలనీ అధ్యక్షుడు పాండవ్ రెడ్డి, సంక్షేమ సంఘం సభ్యులు సుధాకర్ రెడ్డి, నరసింహ, నరేంద్ర రాజు, కుమారస్వామి, శ్రీనివాస్ రెడ్డి, శ్రవణ్, రవి, కాలనీ తదితరులు పాల్గొన్నారు.

# అక్షరయాన్ సాహిత్య అవార్డులు ప్రదానం

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్‌: అక్షరయాన్ సాహిత్య అవార్డులను రవీంద్రభారతిలో ప్రదానంచేసారు. సుంకసారి రమేశ్(ఆకాశవాణి), బైసదేవదాసు(నేటినిజం), కే.యం.రాధాకృష్ణన్(సంగీత దర్శకులు), కనుమూరి జ్యోతి అతిథులుగా హాజరయ్యారు. సాహిత్య అవార్డులను ఈ సందర్భంగా ప్రదానంచేసారు.అవార్డులు అందుకున్నవారు వీరే–డా.ఎన్.అనంతలక్ష్మి, రంగరాజు పద్మజ(తరిగొండ వెంగమాంబ పురస్కారం),డా.జయప్రద సోమిరెడ్డి, గోగుశ్యామల (బండారు అచ్చమాంబ), డా.ఆర్.కమల, అనిశెట్టి రజిత(కుప్పాంబిక), డా.బండసరోజన, డా.కుసుమారెడ్డి(రంగాజమ్మ), డా.కామేశ్వరి, డా.చాగంటి కృష్ణకుమారి(కోడూరి లీలావతి),ఆకె ళ్ళ వెంకట సుబ్బలక్ష్మి, వి.శాంతి ప్రబోధ (కోడూరి పద్మిని), పి.సదా, కదలి(యువ పురస్కారం), బి.సౌమ్య, శ్రీజ(బాలికా పురస్కారం), వలిపే రామ్ చేతన్, డి.జితిన్‌కుమార్(బాలుర పుర పురస్కారం),బర్రెడ్డి అంజన సాయి వేదాన్షి2వ తరగతి (ప్రోత్సాహక బహుమతి),స్వాతి శ్రీపాద(అనువాద శిల్పి),డా.చివుకుల శ్రీలక్ష్మి, ములుగు లక్ష్మీ మైథిలి,తిరుకోవేల కిరణ్మయి (అక్షరయాన్ మోటివేటర్ అవార్డులు),విశ్వైక(అక్షరయాన్ క్రియాశీలి అవార్డు),ఘాలి లలిత ప్రవల్లిక (బాలల శిల్పి)–మొత్తం 11 పురస్కారాలను ప్రదానంచేసారు.జ్ఞాపకాలో లీలాపద్మజం పుస్తకావిష్కరణ జరిగింది.రాచూరి శ్రీచందన స్వీయకృతుల గానం చేసారు.అక్షరయాన్ –అయినంపూడి శ్రీలక్ష్మి, స్రవ ంతి ,అనురాధ , శోభాపేరిందేవి సభను సమన్వయం చేసారు.

## యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం హర్షనీయం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కొంపల్లి మేజర్ న్యూస్ : యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం హర్షనీయమని బిఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం 129 సూరారం డివిజన్ సాయిబాబా నగర్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన నాయుడు కిచెన్ ను బిఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ నాణ్యతతో కూడిన అద్వితీయ రుచులకు చిరునామా గా నాయుడు కిచెన్ నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మం త్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ హుస్సేన్, వెంకట రవి తదితరులు పాల్గొ న్నారు.

# బడంగ్పేట్ లార్డ్స్ పాఠశాలలో 20వ వార్షికోత్సవ వేడుకలు




బడంగ్పేట్ లార్డ్స్ హై స్కూల్ వార్షికోత్సవం వేడుకలు.

బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 02):లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మొదట స్థాపింపబడ్డ బ్రాంచ్ బడంగ్పేట్ లార్డ్స్ టాలెంట్ హై స్కూల్లో 20వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లోనీ ఈ వార్షికోత్సవం వేడుకలలో లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ సిద్దాల బీరప్ప వైస్ చేర్మెన్ శ్రీనివాస్ రెడ్డి ల ఆధ్వర్యంలో జరిగింది. అది ఎంత పెరుగుతుందని విద్యార్థులు నేటి సాంకేతిక విద్యను సక్రమంగా ఉపయోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి జె శ్రీనివాసరావు, జి. మహేంద్ర కుమార్ ఫస్ట్ వైస్ గవర్నర్ లైన్స్ క్లబ్ పాల్గొని వారు మాట్లాడుతూ... విద్యార్థుల్లో నిరంతరమైన కృషి ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మరో ముఖ్యఅతిథి అసిస్టెంట్ ప్రొఫెసర్ నీలోఫర్ హాస్పిటల్ డాక్టర్ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థిని ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి నిర్విరామంగా కృషి చేయాలని సూచించారు. ఈ వార్షికోత్సవాల్లో మాజీ మీర్పేట్ కార్పొరేటర్లు ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, రామకృష్ణ,రేఖన్ కన్స్ట్రక్షన్ చైర్మన్ నారాయణ, మురళి తదితరులు పాల్గొన్నారు. పాఠశాలల చైర్మన్ బీరప్ప మాట్లాడుతూ.... తల్లిదండ్రులకు లార్డ్స్ యాజమాన్యంపై ఉన్న అమితమైన నమ్మకం మరియు వారి ప్రోత్సాహం అధ్యాపక బృందం అహర్నిశల కృషి పిల్లల పట్టుదల మా విజయానికి కారణాలు అన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వైస్ చైర్మన్ బేర్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ లార్డ్స్ స్కూల్లో విద్యతోపాటు అన్ని రంగాలలో రాణించే విషయాలను ముందుంటామని తెలియజేశారు. విద్యా అనేది నిరంతరమైన ప్రక్రియ అని తెలియజేస్తూ మా దగ్గర ఉన్న ప్రతి ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిల కష్టపడుతూ విద్యార్థులలో మమేకమై విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడంలో సఫలీకృతులు అవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ టీమ్ సతీష్ కుమార్, బడంగ్పేట్ బ్రాంచ్ ప్రిన్సిపల్ సంతోష్ లార్డ్స్ ఐఐటి బ్రాంచ్ ప్రిన్సిపాల్ భానుర్ శ్రీనివాసరెడ్డి, ప్రైమరీ బ్లాక్ ఇన్చార్జ్ రేఖ అన్ని బ్రాంచెస్ ప్రిన్సిపల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల ఆకట్టుకున్న నృత్యాలు

# హిమాలయ వెల్‌నెస్ స్మైల్ ముస్కాన్ ప్రారంభించిన పివి సింధు

గచ్చిబౌలి,మేజర్ న్యూస్

బీ హిమాలయ వెల్‌నెస్ కంపెనీ తన ముస్కాన్ చొరవను ప్రకటించింది.హిమాలయ వెల్నెస్ ఆదివారం బ్యాడ్మిం టన్ క్రీడాకారిణి పివి సింధుతో కలిసి పనిచేస్తున్నట్లు ప్రకటించింది, ఆమె చీలిక పెదవి వైద్య పరిస్థితి గురించి అవగాహన పెంచుతుందని ,జీవితాన్ని మార్చే చికిత్స కోసం సరైన సమయంలో ఎక్కువ మంది పిల్లలను గుర్తించేలా చూస్తుందని, ఉచితంగా అందించబడుతుందని అన్నారు.సరైన పోషకాహారం, ప్రసంగం మరియు మొత్తం అభివృద్ధిని పొందడంలో ఇబ్బందులు వంటి చీలిక పరిస్థితులతో బాధపడు తున్న పిల్లలు ఎదుర్కొంటున్న విస్తృత ఆరోగ్య సవాళ్లను కూడా ఆమె పరిష్కరిస్తుందని తెలిపారు.2016 నుండి భారతదేశంలోని 600 కి పైగా జిల్లాల నుండి 2,000 మందికి పైగా పిల్లలకు ఉచిత క్లెఫ్ట్ లిప్ సర్జరీలను నిర్వహించినట్లు వెల్నెస్ కంపెనీ తెలిపింది.“ఆత్మవిశ్వాసం పిల్లల భవిష్యత్తును రూపొందిస్తుంది. ఇది వారి కలలను వెంబడించడానికి సంకోచం లేకుండా ప్రపంచాన్ని ఎదుర్కోవడానికి వారికి ధైర్యాన్ని ఇస్తుందని అన్నారు.. ప్రతి బిడ్డకు ఆ బలానికి అర్హత ఉంది మరియు వారు పరిమితులు లేకుండా ఎదగగలరని నిర్ధారించడంలో క్లెఫ్ట్ కేర్ యాక్సెస్ కీలక పాత్ర పోషిస్తుంది, ”అని సింధు అన్నారు.

## డా. బి ఆర్. అంబేద్కర్ జయంతిని, సీఎం అధ్యక్ష తన నిర్వహించాలి : దళిత బహుజన పార్టీ

హైదరాబాద్ / మేజర్ న్యూస్ : డా. బి ఆర్. అంబేద్కర్ జయంతిని, బాబు జగ్ జీవన్ రామ్ జయంతితో కలిపి ఉత్సవ కమిటీని ఏర్పాటును దళిత బహుజన పార్టీ,జాతీయ కమిటీ వ్యతిరేకిస్తోందని, ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు, సుప్రీం కోర్ట్ న్యాయవాది, వడ్లమూరి కృష్ణస్వరూప్ ప్రభుత్వానికి తెలిపారు. ఆదివారం పార్టీ కేంద్ర కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశలో ఆయన మాట్లాడు తూ, ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత మానవ హక్కుల ఉద్యమ పితామహులు, భారత రత్న డా. బి ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే ఉత్సవ ములు బాబు జగ్ జీవన్ రామ్ తో కలిపి నిర్వహించే ప్రయత్నం విరామించుకోవాలని వడ్లమూరి డిమాండ్ చేశారు. అంబేద్కర్ స్థాయిని కుదించే కుట్ర పూరిత ప్రయత్నాలు మానుకోవాలన్నారు. దేశం కోసం పీడితే ప్రజల హక్కులకోసం తన కుటుంబం, ఆయన జీవితాన్నీ త్యాగం చేసిన మహనీయుల జయంతిని, గాంధీ కాంగ్రెస్, మనువాద దోపిడీ పాలక వర్గానికి ప్రతినిధిగా ఉన్న బాబు జగ్ జీవన్ రామ్ జయంతిని, అంబేద్కర్ జయంతి తో కలిపి ప్రభుత్వం ఉత్సవాలు నిర్వహించడమంటే, అంబేద్కర్ ను అవమాణించడమే నని ఆయన అన్నారు. ఐక్య రాజ్య సమితి ఆధ్వర్యంలో,ఆయన జయంతి ఏప్రిల్ 14న, ప్రపంచ విజ్ఞాన దినోత్సవంగా పాటిస్తూ, 193సభ్య దేశాలు పిలుపు నిస్తుంటే, తెలంగాణ లో మాత్రం ఆయన స్థాయి ని తక్కువగా చూపే ప్రభుత్వ ప్రయత్నాలు మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సారి అంబేద్కర్ జయంతి ని రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన, కేంద్రం లో ప్రధాని అధ్యక్ష తన నిర్వ హించాలని, ఉత్సవ కమిటీ లల్లో కుల సంఘాల ప్రమేయాన్ని నిలువరించాలని, ఉచ్చవాల నిర్వహనకు, రాష్ట్రం లో 500 కోట్లు, కేంద్ర స్థాయిలో 5000కోట్లు కేటాయించి, ఉచ్చవాలను ఘనంగా నిర్వహిస్తూ లని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కృష్ణ స్వరూప్ డిమాండ్ చేసారు.

# సందీప్ మాదాలను పరామర్శించిన కొలన్ శ్రీనివాసరెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్ :

కొలన్ తులసీ రెడ్డి కేటీఆర్ కాలనీ వాస్తవ్యులు ఆత్మీయులు సందీప్ మాదాల ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగి, కాలుకి ఆపరేషన్ చేయించుకున్నరన్నా విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాసరెడ్డి ఆదివారం వారి ఇంటికివెళ్ళి పరామర్శించి ఆపరేషన్ వివరాలు అడిగి తెల్సుకుని ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. అనుకోకుండా మన ప్రమేయం లేవకుండా కూడా రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు. వారితో పాటు కాలనీ వాసులు ఏలూరి సత్య (నాని), పంగా శ్రీనివాసరావు, కోయన రామకృష్ణ, కోడూరి వెంకట్, శుధీర్ వర్మ, అల్లూరి రాజు, రేణుబాబు, వేమూరి నాగరాజు, రాఘవ తదితరులు పరామర్శించటం జరిగింది.రంజాన్ నెల ప్రారంభమైన సందర్భంగా..రాజీవ్ గృహకల్ప ముస్లిం సోదరులు రంజాన్ నెల ప్రారంభమైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పలువురు సోదరులు కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌస్, పంగా శ్రీనివాసరావు, కుమార్ యాదవ్, ఎం శ్రీనివాస్, సుధాకర్, దామోదర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలోకి అక్రమ దారులు

- ప్రభుత్వ భూముల సిమెంట్ కడ్డీలను తొలగించకుండా నిర్లక్ష్యం చేసిన ఎమ్మార్వో ఆర్ఐలపై చర్యలు తీసుకోవాలి
- సిపిఎం కార్యదర్శి బుగ్గప్ప


ప్రభుత్వ భూమిలో వేసిన సిమెంట్ కడీలు

యాలాల్ మేజర్ న్యూస్ (మార్చ్ 02)ః మండలం,కొకట్ గ్రామపంచాయతీలో లావుని పట్టా భూమి సర్వే నంబర్ 64/40 ఖాంజాపూర్ గేటు ప్రధాన రోడ్డు హైదరాబాద్ రోడ్డు మార్గంలో ఉంది ఈ భూమిలో భారీ సిమెంట్ కడ్డీలతో పెద్ద గోడను నిర్మించి గేటు పెట్టారు. ఈ భారీ పరారీ గోడ రాజకీయ నాయకుల అండదండలతో జరిగిందని అనుమానాలు రావడంతో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సిపిఎం పార్టీ నాయకులు మండిపడ్డారు ప్రభుత్వ భూమిలోకి అక్రమంగా చొరబడిన రియల్ ఎస్టేడ్ వ్యాపారులపై,వారికీ వత్తాసుగా నిలబడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం యాలాల్ మండల కార్యదర్శి యు.బుగ్గప్ప ఒక ప్రకటన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గతంలో ప్రభుత్వాలు అసైన్డ్ మెంట్ భూములను పేదలకు బతుకుదెరువు కోసం ఇచ్చిన భూములు ఇప్పుడు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమ భూకబ్జాదారుల వల్ల అన్యాక్రాంతానికి గురైతున్నాయి అన్నారు.కబ్జాకు గురవుతున్న భూములపై వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను రక్షించి సిమెంట్ కడ్డీలు వెంటనే తొలగించాలని,పేదలకు ఇండ్ల స్థలాల కోసం పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.అదే విదంగా తాండూర్ నియోజకవర్గంలో అనేక ప్రభుత్వం భూములు ఇలాంటి కబ్జాల గురైనటువంటి పరిస్థితి ఉంది ప్రభుత్వం అసైన్డ్ మెంట్ భూములు లావని పట్టాలు పేదప్రజల బతుకుదెరువు కోసం ప్రభుత్వం భూములు ఇచ్చింది కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూకబ్జాదారులు అసైన్మెంట్ భూమి పట్టదారులతో కుమ్మక్కై కబ్జా చేయడానికి ప్రయత్నంలో భాగంగా సిమెంట్ కడ్డీలు వేసి హైదరాబాద్ రోడ్డుకు పక్కన ఖానీజాపూర్ గేటు పక్కన అనేక మంది నిరుపేదలకు సాగుభూమి కోసం బతుకుదెరువు గురించి ప్రభుత్వం లావుని పట్టాల కింద భూమి ఇస్తే ఇప్పుడు కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు లావని పట్టాదారులకు డబ్బులు ఆశ చూపించి అక్రమంగా ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం చేస్తూ రియల్ ఎస్టేట్ అక్రమ వ్యాపారులు ప్రభుత్వ భూములలో వారి ఇష్టానుసారంగా వ్యవహరించి ప్రభుత్వ భూములలో లావని పట్టా సర్వే నంబర్ 64/40 అనేక మందికి నిరుపేదలకు సాగు చేసుకోవడానికి గత ప్రభుత్వం కేటాయించింది. ఇప్పుడు అందులో రియల్ ఎస్టేట్ అక్రమ దారులు ప్రవేశించి వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.ఈ ప్రభుత్వ భూమి అన్యాక్రాంతానికి గురైన భూములను ప్రభుత్వం జిల్లా కలెక్టర్,సబ్ కలెక్టర్ కబ్జాకు గురైన భూములను తిరిగి వెంటనే తీసుకొని భూమిలేని నిరుపేదలకు ఇండ్ల స్థలాల కేటాయించాలని అన్నారు. అక్రమ దారులనా నుండి ఈ భూమిని రక్షించి,అక్రమ దారులకు అండగా నిలిచిన యాలాల్ ఎమ్మార్వో,ఆర్ఐ లపై వెంటనే చర్య తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేశారు.లేకపోతే పెద్ద ఎత్తున ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ఇష్టారాజ్యంగా... ఇటుక బట్టీలు



మొదటిపేజీ తరువాయి... పలు సమస్యలకు దారి తీస్తోంది. కనీసం అధికారులు అక్రమ ఇటుక బట్టీల వైపు కన్నెత్తి చూడక పోవడం పలు అనుమానాలకు దారి తీస్తోంది. వేసవికాలంలో ఇళ్ళ నిర్మాణాలు ఎక్కువ జరగడంతో, గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలకు ఇటుకలను వాడుతున్నారు. దీంతో వీటికి మంచి గిరాకీ ఉంది. ఈ నేపథ్యంలో జిల్లాలోని ఆయా మండలాలలో గల నివాస గృహాలు, రహదారుల పక్కనే భారీ స్థాయిలో ఇటుక బట్టీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. పచ్చని పంట పొలాల మధ్య ఇలా ఇటుక బట్టీలు తయారు చేయడం వల్ల పక్కనే ఉన్న పంటలకు నష్టం వాటిల్లుతోందని పలువురు రైతులు వాపోతున్నారు. రోడ్డు పక్కనే బట్టీలకు నిప్పు పెట్టడంతో రోడ్డు మొత్తం పొగతో నిండుతోంది. దీంతో ఆ దారిలో వచ్చి వెళ్లే ప్రయాణికులకు పలు సమస్యలు తలెత్తుతున్నాయని, పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

**సమస్యలో పలు గ్రామాలు..:**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలలోని ఆయా మండలాలలో ఇటుక బట్టీలు నిబంధనలకు విరుద్ధంగా తయారు చేయడంతో పొగ, దుమ్ము, దూళితో నానారకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారూ. నివాస గృహాలు పక్కనే ఇటుక బట్టీలు తయారు చేయడం వల్ల దుమ్ము, దూళి, పొగ, వాసన లాంటివి ప్రత్యక్షంగా పరిసర గ్రామాలను చుట్టుముట్టుతున్నాయి. దుస్తులు ఉతికి బయట ఆరేసుకోవడానికి వీలులేని పరిస్థితి ఏర్పడిందని, ఇటుక బట్టీలు కాల్చేటపప్పుడు వచ్చే వాసన భరించలేని దుస్థితి నెలకొందని కొంతమంది గృహిణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ భవనం కూడా కూడా నలుపు రంగులోకి మారిపోతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పన్ను ఎగ్గొడుతున్న ... చర్యలు శూన్యం :**

ఎలాంటి పన్ను కట్టని వ్యాపారులు ఏటా రూ. కోట్లలో వ్యాపారం జరుగుతున్న వీటి నిర్వాహకులు మాత్రం గ్రామ పంచాయతీలకు ఎలాంటి పన్నులు చెల్లించడం లేదు. వ్యాపారంలో 2 శాతం పన్ను చెల్లించాలని నిబంధనలు ఉన్నా బట్టీల వ్యాపారులు పట్టించుకోవడం లేదు. జిల్లాలోని ఆయా మండలాలో గల గ్రామాలలో ఇటుకబట్టి కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రతి బట్టీలోనూ దాదాపు లక్ష నుంచి పది లక్షల వరకు ఇటుకలు కాల్చి ఒక్కొక్కటి రూ.8 చొప్పున మార్కెట్లో విక్రయిస్తుంటారు. ఒక యాజమాని కనీసం ప్రతీ వేసవిలో రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఇటుకలు విక్రయిస్తారు. వీటి ద్వారా సుమారు రూ.రెండు కోట్ల వరకు వ్యాపార లావాదేవీలు జరుగుతుంటాయి. కానీ పంచాయతీలకు ఎలాంటి పన్నులు చెల్లించడం లేదు. విక్రయ సమయంలో ఎలాంటి రసీదులు ఇవ్వడం లేదు. దీంతో వాణిజ్య పన్నుల శాఖకు చెల్లించాల్సిన రెండు శాతం పన్నులు చెల్లించడం లేదు. పంచాయతీ రాజ్ యాక్టు ప్రకారం గ్రామంలో జరిగే విక్రయాల్లో 2 శాతం పంచాయతీ ఖాతాల్లో ఖచ్చితంగా జమ చేయాల్సి ఉంటుంది. కానీ వ్యాపారికి నేరుగా కొనుగోలుదారులు డబ్బులు చెల్లించడంతో పంచాయతీ ఆదాయానికి గండి పడుతోంది.

**వ్యవసాయ భూములను వ్యవసాయేతర పనులకు వినియోగం :**

పచ్చని పొలాల్లో ఇటుకబట్టీల వ్యాపారం భూ పరిరక్షణ చట్టం ప్రకారం వ్యవసాయానికి పనికి రాని భూముల్లోనే ఇటుక బట్టీలు నిర్వహించాలి. కానీ గ్రామీణ ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్దంగా పచ్చని పంట భూముల్లో ఇటుక బట్టీలు ఏర్పాటు చేస్తున్నారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరగా చేసుకొని అధికారులకు మామూళ్లు చెల్లించి అడ్డదారుల్లో బట్టీలు నిర్వహిస్తున్నారనే విమర్శలూ లేకపోలేదు. ఆయా మండలాల్లో మండల కేంద్రానికి, గ్రామాలకు కూత వేటు దూరంలోనే ఈ వ్యవహారం యథేచ్ఛగా సాగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. ఆయా పంచాయతీ పరిధిలోని శివారు ప్రాంతాల్లో పంట పొలాల్లో ఇటుక బట్టీలను కొనసాగిస్తుండడం గమనార్హం. పచ్చని పొలాల పక్కనే ఇటుక బట్టీలు నిర్వహిస్తుండడంతో ఆ ప్రభావం వాటిపై పడి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## మంచి కార్యక్రమాలు

# చరిత్రలో సజీవం

మొదటిపేజీ తరువాయి...

చదువుకునే ప్రభుత్వ కళాశాలలో అన్ని సౌకర్యాలు ఉండాలనే లక్ష్యంతో నూతన కళాశాల భవన నిర్మాణం తలపెట్టానని అన్నారు. మంచి కార్యక్రమం కోసం కళాశాల పూర్వ విద్యార్థులతో కలిసి పిలుపునివ్వగా ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించినందుకు దన్యవాదాలు తెలిపారు. అనుకున్న విదంగా అనుకున్న సమయంలో కళాశాల భవనం పూర్తి చేసి తీరుతామన్నారు. కళాశాల నిర్మాణానికి ప్రతి ఒక్కరు తమకు తోచిన ఆర్థిక సహాయం అందిస్తూ మంచి కార్యక్రమంలో బాగస్వాములు అవుతున్నారన్నారు. ప్రభుత్వ కళాశాల భవన నిర్మాణం పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగించే కార్యక్రమం ఒక యజ ంలా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులతో పాటుగా స్వచ్చంద సంఘాలు, రియల్ వ్యాపారులు, రిటైర్డ్ ఉద్యోగులు అందించిన సహకారం గొప్పదన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పి.శ్రీశైలం రెడ్డి



యాలాల మేజర్ న్యూస్ (మార్చ్ 02)ః మండలం పరిధిలోని దేవనూర్ గ్రామనికి చెందిన మాజీ ఎంపీటీసీ మంత్రి మొగులమ్మ కుమారుడు ఎల్లప్ప-ఇందు వివాహ వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పి శ్రీశైలం రెడ్డి స్థానిక నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బషీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, యాలాల పిఎసిఎస్ వైస్ చైర్మన్ వడ్డే రాములు సీనియర్ నాయకులు రమేష్ అధికార ప్రతినిధి వెంకట్ రెడ్డి, దేవనూర్ మంత్రి వెంకటయ్య రాఘవపూర్ మాజీ సర్పంచ్ వెంకటయ్య,పాండురంగారెడ్డి,చిట్టి పటేల్,చంద్రశేఖర్ రెడ్డి రఘు, కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా మాజీ కో అప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబ



యాలాల మేజర్ న్యూస్ (మార్చ్ 02)ః మండల కేంద్రంలోని వెంకోబా కన్వెన్షన్ లో ఆదివారం జరిగిన బిఆర్ఎస్ దేవనూర్ మాజీ ఎంపీటీసీ మంత్రి మొగులమ్మ కుమారుడు పెళ్లికి వికారాబాద్ జిల్లా మాజీ కో అప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబ హాజరై నూతన వధూవరులను అక్షింతలేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంత్రి వెంకటయ్య, ఏఎంసి డైరెక్టర్ రాజు,మాజీ వైస్ ఎంపీపీ అనంతయ్య ముదిరాజ్, ఆకుల బస్వారాజ్,మాజీ డైరెక్టర్ శ్రీనివాస్, మాజీ డైరెక్టర్ వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్ సీరెల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిలు, లాలుముదిరాజ్, వెంకట్,తదితరులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపణోత్సవాలకు

# భక్తులెల్లరు తరలిరావాలి

● ఆలయకమిటి సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తోలు జంగయ్య



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 02): మాడ్గుల మండలం నర్సాయపల్లి గ్రామంలో నూతనంగా నిర్మితమైన రేణుకా ఎల్లమ్మ దేవత విగ్రహ ప్రతిష్టాపణోత్సవాలను ఆదివారం నుండి ఈనెల 4వరకు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటి సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తోలు జంగయ్య తెలిపారు. ఆలయకమిటి, గ్రామస్థుల ఆధ్వర్యంలో కొనసాగే ఈ ఉత్సవానికి నర్సాయపల్లి గ్రామస్థులతో పాటు మండలంలోని అన్ని గ్రామాల భక్తులంతా తరలిరావాలని ఆయన కోరారు. ఈ మేరకు ఉత్సవాల వివరాలను ఆదివారం తోలు జంగయ్య వివరిస్తూ మూడురోజుల పాటు కొనసాగే ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు ఉదయం 9గంటలకు తెప్ప పుట్టబంగారం, శుద్ధగంగాజలంతో అమ్మవారికి అభిషేకం, విగ్రహ శయనం అనంతరం సాయంత్రం 5గంటలకు రేణుకా ఎల్లమ్మ దేవత ఒగ్గుకథ కార్యక్రమాన్ని నిర్వహించినట్లుమ తెలిపారు. అదేవిధంగా ఈనెల 3న ఉదయం 6గంటలకు అమ్మవారికి సుప్రభాతసేవ , 7గంటల నుండి 9-30గంటల వరకు అమ్మవారి విగ్రహానికి జలాభిషేకం 11-33 గంటలకు అమ్మవారి విగ్రహానికి యంత్రప్రతిష్ట, మంగళహారతి కార్యక్రమాలు ఉంటాయని, అదేవిధంగా ఉత్సవాల ముగింపు రోజైన ఈనెల 4న ఉదయం 6గంటల నుండి అమ్మవారికి పూజలు, 10-41 గంటల కు ఎల్లమ్మ దేవత కళ్యాణోత్సవం, అమ్మవారికి ఒడిబియ్యం, బోనాలు కార్యక్రమాలు ఉంటాయని తోలు జంగయ్య వివరించారు. అదేవిధంగా మధ్యాహ్నం 1-30గంటలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆయా కార్యక్రమాలకు భక్తులెల్లరు తరలివచ్చి ఎల్లమ్మ దేవత అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆలయకమిటి సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తోలు జంగయ్య కోరారు.

# చట్టాలపై నమ్మకం ఉంది



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూన్న ఎంఎ శుకూర్

మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి 2): న్యాయ స్థానాలు, చట్టాలపై నమ్మకం ఉందని కోర్టులో తీర్పు నాకు అనుకూలంగా వస్తుందని ఎంఎ శుకూర్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ..తుమ్మలూర్ సర్వే నెంబర్ 378లో గల భూమిని 2006 సంవత్సరం అగస్టులో పేపర్ ప్రకటన చేసి 2006 సెప్టెంబర్ 26 రోజున 3 ఎకరాల 29 గుంటల భూమిని బండారు విజయలక్ష్మి నుండి రిజిస్ట్రేషన్ చేయించుకున్నాని అన్నారు.గత 20 సంత్సరాల నుండి వ్యవసాయం చేస్తున్నాని ,పండ్ల తోటలను పెంచన్నాని అన్నారు. భూమికి సంబంధించిన లింక్ దస్తవీజులు మావద్ద ఉన్నవని తెలిపారు.కావలని కొందరు నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. న్యాయ స్థానంలో తీర్పు వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కావలి జంగయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రావిరాల ఎస్‌బిఐ ఏటిఎంలో చోరీ



రావిర్యాలలో ఏటిఎం పగలకొట్టిన దొంగలు

మహేశ్వరం,మేజర్‌న్యూస్ (మార్చి2): తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల ఎస్‌బిఐ ఏటిం చోరీ జరిగినట్లు అధిభ ట్ల సిఐ తెలిపారు.సిఐ తెలిపిన విరాల ప్రకారం శనివారం అర్ధరాత్రి రావిర్యాల ఎస్‌బిఐ ఏటిఎంలో షిఫ్ట్ కారులోనాలుగురు దొంగలు వచ్చి, ముందుగా సిసి కెమెరాలపై స్ప్రే కొట్టి సైరన్ మోగకుండా పెన్సార్ వైర్లను కట్ చేసి క ట్టర్ ఇనుపరాడ్ల సహాయంతో ఏటిఎంను పగలకొట్టి దాదాపు 30 లక్షల రూపాయాలన తీసుకొని పారిపోయినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకోని దరాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.దొంగల కోసం బృందాలుగా ఏర్పాడి గాలిస్తున్నట్లు తెలిపారు. మహేశ్వరం డిసిపి సునితారెడ్డి, ఏసిపి రాజు ఘటన స్థలానికి చేరుకొని ఏటిఎంను పరిశీలించారు.

# హామీలు అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం

● సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రామ్‌చందర్



కందుకూరు, మేజర్‌న్యూస్( మార్చి 02): ప్రజలు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని సీపీఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు దుబ్బాక రాంచందర్ ఆరోపించారు. జిల్లా పార్టీ కమిటీ పిలుపు మేరకు ఆదివారం మండలంలోని నేదునూరులో గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలపై సర్వే నిర్వహించారు.గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలు ఉన్నారని,ఇండ్ల స్థలాలు, రేషన్‌కార్డులు, పెన్షన్లు, అండర్‌డ్రైనేజీ, సీసీ రోడ్లు లేనట్లుగా సర్వేలో గుర్తించినట్లు తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 ఏండ్లు గడుస్తున్నా నేటికి ఇండ్లులేని పేదలు ఉన్నారని అన్నారు. ప్రభుత్వాలు పేదల పట్ల నిర్లక్షవైఖరి వహిస్తున్నారని, ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన పేదల బతుకులు మారడం లేదన్నారు. గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు, పెన్షన్లు, డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చిన పాపానపోలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన గ్యారంటీలకు అమలు చేయడంతో విఫలమయ్యారని విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించకపోతే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల నాయకులు బుడ్డీరపు శ్రీనివాస్, అంకగళ్ల కుమార్,గ్రామ కార్యదర్శి మిద్దె యాదయ్య,రాయికంటి శేఖర్, ఉన్ని సాయిలు,వంగూరి యాదయ్య, శెరిగె రాములు, ఆర్.జంగయ్య, ఎ.వెంకటయ్య, ఆర్.భిక్షపతి, ఏ.నర్సింహ, కె.శంకరయ్య,ఏ.రాజు,ఏ.శ్రీను, ఏ.జగన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేరరహిత సమాజ నిర్మాణంలో సిసి కెమెరాల పాత్ర కీలకం

● గూడూరు మాజీ ఉపసర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్త



ఆలయనిర్వాహకులకు సిసి కెమెరాలు అందజేస్తున్న దయానంద్ గుప్త

కొత్తూర్, మేజర్‌న్యూస్ (మార్చి 02): మారుమూల గ్రామాలు మొదలు పట్టణ ప్రాంతాల వరకు సమాజంలో చోటుచేసుకునే దొంగతనాలు, అసాంఘీక కార్యక్రమాలను నిలువరించి నేరరహిత సమాజ నిర్మాణంలో సిసి కెమెరాల పాత్ర అత్యంత కిలకమని కొత్తూర్ మండలం గూడూరు మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నేత ఉప్పల దయానంద్‌గుప్త అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుశాఖ ద్వారా ప్రజలందరికి శాంతియుత జీవనం అందించేందుకు అహర్నిషలు కృషిచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గూడూరు గ్రామంలోని ఆలయానికి స్థానిక మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ సీనియర్‌నేత దయానంద్ గుప్త సొంత నిధులతో సిసి కెమెరాలు సమకూర్చారు. ఈ మేరకు ఆదివారం కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షులు సిద్ధుగౌడ్, సీనియర్ నాయకులు మైలారం పెద్ద జంగయ్య, అశోక్, ఉప్పల చందు గుప్త, కుమ్మరి చిన్నయాదయ్య, మైలారం విశాల్ తదితరులతో కలిసి ఆలయ నిర్వాహకులకు దయానంద్ గుప్త సిసి కెమెరాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ ఆస్తుల పరిరక్షణ, ప్రజాహితానికి తనవంతు తోడ్పాటుగా సిసి మెరాలు అందజేసినట్లు తెలిపారు. దొంగతనాల నివారణ, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రభుత్వం పోలీసుశాఖ ద్వారా చేపడుతున్న చర్యలకు ప్రతి ఒక్కరు సహకరించి గ్రామంలోని ప్రధాన కూడళ్ళు, వర్తక, వాఫిజ్యకేంద్రాల వద్ద సిసి కెమెరాల ఏర్పాటుకు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు, ఆలయకమిటి సభ్యులు ఉన్నారు.

# గ్రామాభివృద్దే తన లక్ష్యం: మాజీ సర్పంచ్ రాజశేఖర్



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 2)ః గ్రామాభివృద్దే తన లక్ష్యమని ఈర్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ముత్తంగి రాజశేఖర్ అన్నారు. మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామంలో శనివారం ఎస్‌డీఎఫ్, ఎన్‌ఆర్జీఎస్ నిధులు రూ.15లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామాభివృద్ధి నిరంతరం కృషి చేస్తానన్నారు. గ్రామస్తులకు నిత్యం అందుబాటు లో ఉంటూ గ్రామంలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా గుర్తించి పరిష్కరిస్తానన్నారు. ఎమ్మెల్యే కృషితో గ్రామాభివృద్ధికి నిధులు తీసుకొస్తానని, అన్ని వార్డు సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు పూర్తిస్థాయిలో నిర్మిస్తామన్నారు. సీసీ రోడ్డు కోసం నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే కాలె యాదయ్య గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మాజీ మున్నూర్ నర్సింలు, నాయకులు ముత్తంగి శ్రీనివాస్, కోళ్లగల్ల శ్రీనివాస్, మున్నూర్ శివకుమార్, చుక్కల రాఘవేందర్, చుక్కల సురేందర్‌గౌడ్, కొండ సురేష్, కోళ్లగల్ల ప్రసాద్, చుక్కల శ్రీహరి, కుమ్మరి శ్రీనివాస్, మైండ్ల రామస్వామి, కోలగల్ల భాస్కర్, వనం అనంత్‌రెడ్డి, చుక్కల రాజేష్, పకీర్ ఖాజా, కుమ్మరి బిక్షపతి, పామైన పరమేష్, శివశంకర్‌గౌడ్, రాజు, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

# ఉచిత వైద్య శిభిరాలను ప్రజలు సద్వినియోగించుకోవాలి

● గంధంగూడలో ఉచిత వైద్య శిభిరంలో రాజారాం, భోగాల శ్రీనివాస్, తలారి ప్రేమ్‌కుమార్‌లు



:వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ప్రజలు

గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 02): ప్రజలు ఉచిత హెల్త్ క్యాంపులను సద్వినియోగించుకోవాలని గంధంగూడ ఆదిత్య క్లీనిక్ రాజారాం, భోగాల శ్రీనివాస్, నార్సింగి మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్‌లు అన్నారు. ఆదివారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని గంధంగూడ ఆదిత్య క్లీనిక్ రాజారాం, భోగాల శ్రీనివాస్, నార్సింగి మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత జీవిత కాలంలో రోజురోజుకు వ్యక్తిగత ఆరోగ్యంపై దృష్టి సారించే పరిస్థితులు లేకుండా పోయాయని అన్నారు. ఇలాంటి క్రమంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. మన ఆరోగ్యాన్ని సంరక్షించుకుంటేనే ఏది చే సినా విజయం సాధించవచ్చున్నారు. ఎక్కడ ఉచిత ఆరోగ్య శిభిరాలు నిర్వహించినా మన ఆరోగ్యం కోసం స్వచ్ఛందంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రస్తుత జీవన శైలీలో స్వీయ ఆరోగ్యాన్ని కాపాడుకునే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోలేకపోతు న్నామన్నారు. ఊబకాయం, మధుమేహం, బీపీ, ఊపిరితిత్తులు వంటి ప్రమాదకర వ్యాధులు ఇటివల కాలంలో తీవ్రమయ్యాయన్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎప్పటికప్పుడు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుడి మల్కాపూర్ మార్కెట్ చైర్మెన్ మల్లేష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్ సాగర్‌గౌడ్, సురేష్ గౌడ్, రాందాస్ ముదిరాజ్, లక్ష్మణ్, శ్రీనివాస్ ముదిరాజ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యంగా పోరాడుతూ బీసీ హక్కులను సాధించుకుందాం

● యువత రాజకీయ ప్రలోభాలకు లొంగదు
● చరిత్రను తిరిగి రాసే శక్తి యువతకు ఉంది
● జాతీయ బీసీ సంఘం నేత రాజ్ కుమార్ వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న రాజ్ కుమార్



నినాదాలు చేస్తున్న బీసీ నేతలు

తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02): యువకులు రాజకీయ పార్టీ నాయకులు పెట్టె ప్రలో బా లకు లొంగ కుండా జాగ్రత్త గా ఉంటూ ముందుకు సాగాలి అని జాతీయ బీసీ సంఘం కార్య వర్గ సభ్యులు మరియు తాండూరు నియోజకవర్గం బీసీ సంఘం కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ పేర్కొన్నారు. తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండలం గొట్లపల్లి గ్రామంలో ఆదివారం నాడు మండల యువజన బీసీ సంఘం అధ్యక్షులు నవీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం కు రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరైనరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యంగా పోరాడుతూ బీసీ హక్కులను సాధించుకుందాం అనిఅన్నారు. చరిత్రను తిరగ రాసే శక్తి యువతకు ఉన్నదని అన్నారు మహనీయులను ఆదర్శనంగా తీసుకొని ముందుకు సాగుదాం అని అన్నారు. యువత దూర అలా వాట్లకు దూరంగా ఉండాలి అని చెప్పారు. విద్యార్థుల నుండి రాజకీయాల వరకు బీసీ లు అనేక సమస్య లు ఎదురకొంటున్నారని అన్నారు. బీసీ సమస్య లపై జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య అనేక ఉద్యమాలు చేసి ఎన్నో విజయాలు సాధించారని చెప్పారు. ఈ కార్యక్రమం లో బీసీ సంఘం నేతలు సయ్యద్ సుకుర్, శ్రవణ్ కుమార్, శివ లీల, శ్రీనివాస్, అరుణ్ రాజ్, బసవ రాజ్, మల్లన్న, నారాయణ, చంద్రప్ప, శేఖర్, శ్రీశైలం, గోరె పటేల్, ఇర్ఫాన్, వెంకటేష్, మొగులాప్ప, జనార్దన్, బాల్ రాజ్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుద్యోగుల హక్కుల కోసం పోరాటం తప్పదు : ఏఐవైఎఫ్ హెచ్చరిక

● యువత రాజకీయాల్లోకి రావాలి ● ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి తీర్మానం ● ప్రభుత్వ శాఖల్లో 1.91 లక్షల ఖాళీ పోస్టులు, 2 లక్షల ఉద్యోగాల హామీ ఇంకా పెండింగ్ – వలి ఉల్లా ఖాద్రీ






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 02): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఈసీఐఎల్‌లోని లయన్స్ క్లబ్ హాల్‌లో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో లక్షల సంఖ్యలో పోస్టులు ఖాళీగా ఉన్నా, భర్తీ చేసే దిశగా ఏ చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ప్రస్తుత రాజకీయ వ్యవస్థ కుల, మత, ప్రాంత వాదాలకు ప్రాధాన్యం ఇస్తూ యువతను గందరగోళానికి గురిచేస్తోందని అభిప్రాయపడ్డారు. యువత కుల, మత రాజకీయాలను దూరంగా ఉంచి, సమసమాజ స్థాపన కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో మంచి నాయకత్వాన్ని పెంచేందుకు, యువత రాజకీయాల్లోకి ఆకర్షితులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చినా, ఇప్పటి వరకు 55,143 పోస్టుల మాత్రమే భర్తీ చేసింది. పీఆర్సీ కమిటీ నివేదిక ప్రకారం, రాష్ట్రంలో ఇంకా 1,91,126 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వలి ఉల్లా ఖాద్రీ తెలిపారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 1.32 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశామని గత ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, కేవలం 40 వేల ఉద్యోగాలకే నోటిఫికేషన్లు జారీ అయ్యాయని అన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ? అందరూ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం పేరుతో ప్రచారార్భాటాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని, అయితే ఉద్యోగాల భర్తీ విషయంలో మాత్రం చర్యలు తీసుకోవడం లేదని ఆక్షేపించారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో యూత్ డిక్లరేషన్‌లో జాబ్ క్యాలెండర్ ప్రకటించినప్పటికీ, కార్యరూపం దాల్చలేదని అన్నారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, యూత్ కమిషన్‌ను తక్షణమే ఏర్పాటు చేసి, రూ. 1000 కోట్ల నిధులు కేటాయించాలని, అలాగే ప్రభుత్వ రాయితీలతో ఏర్పాటైన పరిశ్రమల్లో 75శాతం రిజర్వేషన్ స్థానికులకు కల్పించాలన్న హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. యువ ప్రజాప్రతినిధి, పెద్ద అంబేర్పేట్ మున్సిపల్ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ మాట్లాడుతూ, యువత రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం పోటీ చేసి, తమ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. రాజకీయాల్లో మార్పు తీసుకురావడానికి యువత ముందుకు రావాల్సిన సమయం ఇదేనని అన్నారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఆఫీస్ బేరర్లు కునుకుంట్ల శంకర్, లింగం రవి, వెంకటేశ్వర్లు, నానబాల రామకృష్ణ, టి. సత్య ప్రసాద్, శ్రీమాన్, బిజ్జ శ్రీనివాసులు, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర సమితి సభ్యులు ఆర్. బాలకృష్ణ, ఎల్లంకి మహేష్, శ్రీనాథ్ రెడ్డి, మొగిలి లక్ష్మణ్, సురేందర్, షేక్ మహమూద్, రాజ్ కుమార్, శివకుమార్, చంద్రశేఖర్, చిరంజీవి, మానస్ కుమార్, మార్కపూరి సూర్య, మస్క సుధీర్ సహా 25 జిల్లాల నుంచి భారీ సంఖ్యలో ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆరోగ్యరన్–2025...

● రాచకొండ రన్నర్స్ ఆధ్వర్యంలో ఆరోగ్యరన్ –2025






మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 02): ఆరోగ్య వంతమైన తెలంగాణ నిర్మాణానికి రాచకొండ రన్నర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్యరన్ –2025 ఈవెంట్ ఎంతో తోడ్పడుతుందని పీర్జాదిగూడనగర మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. ఏవీ కన్స్ట్రక్షన్, ది ఆనంద ఇన్ఫినిటి జాయ్, విజయ రత్న పాఠశాల, సహస్రం డెవలపర్స్ వారి సౌజన్యంతో నారపల్లి లోని భాగ్యనగర నందనవనం రిజర్వు ఫారెస్ట్‌లో రాచకొండ రన్నర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్యరన్ –2025 ఈవెంట్స్ ను పీర్జాదిగూడ నగర మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని 2కు, 5కు, 10కు రన్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన రన్నర్స్ కు బహుమతులను అందజేశారు. అనంతరం జక్కా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాచకొండ రన్నర్స్ సంస్థ ప్రతినిధులు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాలలో మహిళలు, వృద్ధులు, చిన్నారులు, యువత పాల్గొనడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, నిర్వాహకులు ప్రభాకర్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, జావీద్ ఖాన్, నర్సింహా, శ్యామల నర్సింహా, కిరణ్ నాయక్, రమేష్, శంకర్ రావు, మామిడి శ్రీధర్, ఆరోగ్య రన్ స్పాన్సర్స్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కీసర సెరినిటీకి కబడ్డీలో మొదటి బహుమతి

● ప్రత్యేకంగా ప్రశంసించిన జిల్లా క్రీడా అధికార బృందం



కీసర, మేజర్ న్యూస్ (మార్చి 02): శ్రీభవాని రామలింగేశ్వర స్వామి సన్నిధి కీసరగుట్టలో మహాశివరాత్రి పురస్కరించుకుని నిర్వహించిన క్రీడా పోటీలు విజయవంతంగా ముగిశాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా క్రీడా అధికారులు నిర్వహించిన క్రీడా ఉత్సవాల్లో జిల్లాలోని అనేక పాఠశాలల విద్యార్థులు పాల్గొని వారి క్రిడా సామర్థంను కనబరిచారు. క్రీడా పోటీల్లో మొదటి నుండి కబ్బడ్డి పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ముందు వరుసలో నిలిచారు. కీసర సెరినిటీ పాఠశాల క్రీడా కబడ్డీ బాలికల పోటీల్లో ఆడి గెలుపొందిన విధానంను జిల్లా క్రీడా అధికారులు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ మేరకు కీసర సెరినిటీ పాఠశాల నుండి బాలికల కబడ్డీ పోటీలో మొదటి బహుమతి సాధించిన విద్యార్థులకు కీసరగుట్ట దేవాలయ ఛైర్మన్ తటాకం నారాయణ శర్మ బహుమతి ప్రధానం చేశారు. విద్యర్థులను ప్రోత్సాహంచడంలో పాఠశాల యాజమాన్యం చేస్తున్న కృషికి పాదర్ వరప్రసాద్, ప్రిన్సిపల్ మధు సూదన్, ఫాదర్ సకుమార్, పాఠశాల పి.ఈ.టి వెంకటేష్, పారిజాతలను విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

● ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి : ఎస్ఐ శిరీష



చేవెళ్ల, మేజర్ న్యూస్ (మార్చి 2) చేవెళ్ల మండలం అంతారం గ్రామంలో మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించి మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రామ ప్రజలకు వివిధ రోగులకు సంబంధించి వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ శిబిరానికి ఎస్ఐ శిరీష హాజరు గా హాజరై ఆరోగ్య పరీక్షలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రస్తుతం కాలంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలన్నారు. ఆరోగ్య సేవలు నిర్వహిస్తున్న మెడికవర్ హాస్పిటల్ సహకారంతో వైద్య సేవలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ఆసుపత్రికి వెళ్లలేని వయోవృద్ధుల ఆరోగ్యానికి వైద్య శిబిరం ఉపయోగపడుతుందన్నారు. మెరుగైన వైద్యం గ్రామీణ ప్రాంత ప్రజలకు అందలనే ఉద్దేశ్యంతో యువ నాయకులు వెంకటేష్ బాబు, గణపురం తరుణ్ ప్రత్యేక చొరవ తీసుకుని శిబిరానికి సహకరించడం సంతోషకరమన్నారు. సమాజసేవ కార్యక్రమాలు చేపట్టడం పట్ల వెంకటేష్ బాబును అభినందించారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డుకు నిధులు మంజూర్‌పై హర్షం



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బొంరాస్‌పేట్, మార్చి 2 (మేజర్‌న్యూస్):

బొంరాస్‌పేట్ మండలంలోని బాపల్లి తండా పంచాయతీ పరిధిలోని అనంతపూర్‌నుంచి పాలబావి తండా వరకు బీటీ రోడ్డుకు నిధులు మంజూర్ చేయడం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి సహకారంతో రూ.1 కోటి 30 లక్షలు మంజూర్ చేయడంతో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## గ్యారంటీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

● మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పొనుగోటి అర్జున్‌రావు



బిఆర్ఎస్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న నాయకులు.

**ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (మార్చి 02):** ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 02): ఆరు గ్యారంటీల పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీలు, ఇచ్చిన హామీల అమలులో విఫలమైనదని మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పొనుగోటి అర్జున్ రావు విమర్శించారు. ఆదివారం ఆమనగల్లు పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ క్యాలెండర్, డైరీలను ఆయన పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అంతకుముందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అర్జున్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కలిసి పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గండికోట శంకర్, మాజీ ఎంపిటిసి కుమార్, మాజీ సర్పంచ్ సోనా శ్రీను, మాజీ ఎంపిటిసి సరిత పంతు, నాయకులు పరమేష్, వెంకటయ్య, లక్ష్మణ్, వెంకటయ్య, కుమార్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తా...

● నహీదను సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి



నహీదకు రూ. 10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేసిన ఎమ్మెల్సీ

**కొందుర్గు (మార్చి 02) :** విద్యార్థుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తానని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం కొందుర్గు మండల కేంద్రంలో నహీదను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని అన్నారు. కొందుర్గు జిల్లా పరిషత్ పాఠశాలలో ఎనివిదవ తరగతి చదువుతున్న నహీద అదిలాబాద్‌లో జరిగిన కేలో ఇండియా టోర్నమెంట్‌లో (45కేజిల జూనియర్ విబాగంలో ) కరాటే రాష్ట్రస్థాయిలో గోల్డ్‌మెడల్ సాధించిన నహీదకు రూ. 10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మహిళలకు ఆత్మరక్షణ కోసం కరాటే ఎంతో అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి రాజేష్, చందు, రామకృష్ణ, రమేష్, బాల్‌రాజ్ తదితరులు పాల్గోన్నారు.

## ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించండి రిబేట్ పొందండి



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 02):ఎల్ఆర్ఎస్ 2020 పథకంలో భాగంగా 1000 రూపాయలు చెల్లించి ఉన్నవారు అట్టి ప్లాట్ యజమానులు అందరూ మార్చి 31 లోగా ఎల్.ఆర్.ఎస రుసుములో 25 శాతం రిబేట్ పొందాలని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పి. సరస్వతి కోరారు. ఆమె ఆదివారం నాడు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిన్న కాలనీ వాసుల ప్రజలకు ప్లాట్ యజమానులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మీకు ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే కార్యాలయ టోల్ ఫ్రీ నెంబర్ 9014264728 లో సంప్రదించాలని ఉదయం 10 గంటల నుండి 5 గంటల వరకు ఈ ఫోను అందుబాటులో ఉంటుందని ఆమె తెలిపారు.

## హిందూ, ముస్లింలంతా సోదరభావాన్ని కలిగిఉండాలి

● రంజాన్ మాస తొలిరోజు ఉపవాసదీక్షలు విరమింపజేసిన కడ్తాల్ మాజీ ప్రజాప్రతినిధులు



ముస్లీం, మైనార్టీల ఉపవాస దీక్షలు విరమింపజేస్తున్న మాజీ సర్పంచ్


కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 02):హిందూ, ముస్లీంలంతా సోదరభావాన్ని కలిగివుండి పండుగలను కులమతాలకు అతీతంగా కలిసి మెలిసి జరుపుకోవాలని కడ్తాల్ మాజీ జడ్పిటిసి, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్, కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మరెడ్డిలు కోరారు. రంజాన్ మాస ప్రారంభాన్ని పురస్కరించుకొని తొలిరోజు ఆదివారం కడ్తాల్ మండల కేంద్రంలో ముస్లీంలకు ఉపవాసదీక్షలను మాజీ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో విరమింపజేశారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో పాత మజీద్, కొత్త మజీద్ వద్దకు చేరుకొని ఉపవాసదీక్షలు ఆచరించిన ముస్లీం, మైనార్టీలకు వారు ఇఫ్తార్ ఏర్పాటుచేశారు. అదేవిధంగా పవిత్ర రంజాన్ సందర్భంగా ఉపవాసదీక్షలో ఉండే ముస్లిం సోదరుల సౌకర్యార్థం రంజాన్ మాసం పొడవునా మజీదులో చల్లటి సురక్షితమైన మంచినీరు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మజిద్ పెద్దలు మోలీ సాబ్, అబ్దుల్ రహూఫ్, జావిద్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, మాజీ మార్కెట్ డైరెక్టర్ లాయక్‌అలి, సీనియర్ నాయకులు జహంగీర్ అలీ, రాఘవాచారి, పాండు, ఇర్షద్, ఇమ్రాన్, రామచంద్రయ్య, వెంకటేశ్, మహేష్, చెన్నయ్య, సురేష్, బాబ్లు, ఎర్రోళ్ల యాదయ్య, రాజు, కరుణాకర్, ప్రశాంత్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ఉపవాస దీక్షల విశిష్టతను వివరిస్తున్న మాజీ జడ్‌పిటిసి, మాజీ సర్పంచ్‌లు

## పేదింటి ఆడబిడ్డలకు మేనమామగా జర్పుల రాధాకృష్ణ ట్రస్ట్ అధినేత

● వివాహాలకు రూ.21వేల నగదు, పట్టుచీరను అందజేసి పేదలకు అండగా నిలుస్తున్న ట్రస్ట్ అధినేత దశరథ్‌నాయక్ ● సొంతవారే పట్టించుకోని ఈరోజుల్లో పేదలకు అండగా నిలుస్తూ దానకర్ణుడిని తలపిస్తున్న తీరు ● మండల వ్యాప్తంగా దశరథ్‌నాయక్‌కు జేజేలు పలుకుతున్న పేద, మధ్యతరగతివర్గాలు



ఆడబిడ్డ పెళ్ళికి ఆర్థిక సహాయం అందజేస్తున్న మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్

కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 02): ఆపద కాలంలో అయినవారే ముఖం చాటేస్తున్న ఈ రోజుల్లో పేదింటి ఆడబిడ్డల పెళ్ళిలకు 21వేల రూపాయల నగదుతో పాటు మేనమామ కానుకగా పట్టుచీరను అందించడంతో పాటు ఆపదలో ఉన్న నిరుపేదలకు అండగా తానున్నానని వేల రూపాయల ఆర్థిక సహాయంతో ఆదుకుంటున్న కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్‌కు మండల వ్యాప్తంగా పేద, మధ్యతరగతివర్గాల ప్రజలు జేజేలు పలుకుతున్నారు. గతకొన్నేండ్ల కాలంగా కడ్తాల్ మండలంతో పాటు కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, తాండాలకు చెందిన పేదలకు కోట్ల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించడంతో పాటు వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన దశరథ్‌నాయక్ సేవలను ఈ ప్రాంత ప్రజలంతా కొనియాడుతున్నారు.

ఈమేరకు ఆదివారం కడ్తాల్ గ్రామానికి చెందిన డేరంగుల ఎల్లమ్మ పాండు దంపతుల కూతురు మహేశ్వరి వివాహానికి ఆయన హాజరై 21వేల రూపాయల నగదుతో పాటు పట్టుచీరను అందించారు. అదేవిధంగా కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ శారద పాండు, మాజీ డైరెక్టర్ లాయక్ ఆలీ, మాజీ వార్డు సభ్యులు లక్ష్మణ్, నాయకులు యాదయ్య, వెంకటేష్, పాండు, రాజు, జగన్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యం

● నిరుద్యోగ నిర్మూళనే ఫౌండేషన్ ఆశయం

● ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి



జాబ్ మేళాలో మాట్లాడుతున్న టాస్క్ సి ఓ ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (మార్చి 02): కల్వకుర్తి నియోజకవర్గం లో మహిళల ఆర్థిక అభివృద్ధి, నిరుద్యోగ నిర్మూలనే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యమని టాస్క్ సి ఓ ఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘువేందర్ రెడ్డి చెప్పారు. ఆదివారం ఆమనగల్లు పట్టణంలోని ఐక్యత పౌండేషన్ కార్యాలయం ఆవరణలో నిరుద్యోగ మహిళల కోసం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ నిర్వహించిన జాబ్ మేళాలో 200 మంది మహిళా నిరుద్యోగులు పాల్గొనగా అందులో130 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ మహిళలకు ఉపాధి కల్పించి ఆర్థిక భరోసా అందించి అన్ని రంగాలలో రాణించి సాధికారత సాధించ డానికి తన వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. త్వరలో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో మహిళా జాబ్ మేళా లను నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. జాబ్ మేళాకు ముందుకు వచ్చిన ఎలక్ట్రానిక్ కంపెనీకి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇంటర్వ్యూలకు హాజరైన నిరుద్యోగ మహిళలు మాట్లాడుతూ మహిళల కోసం గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించి, తమ ఎదుగుదలకు సహకారం అందిస్తున్న ఫౌండేషన్ చైర్మన్ కు, ఎలక్ట్రానిక్ కంపెనీ ప్రతినిధులకు వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ కంపెనీ ప్రతినిధులు ఉషా, శ్రీకాంత్, సింహాచలం, టాస్క్ సిబ్బంది లావణ్య, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు మాజీ సర్పంచ్ శ్రీరాములు, మల్లేష్ నాయక్, రాజశేఖర్, అభినవ్ రెడ్డి, కొండల్ రెడ్డి, చంద్రశేఖర్, భాస్కర్, మహిళలు పాల్గొన్నారు.

# పుచ్చకాయ నీరే కాదు... పోషకాల గని


రోడ్డుపై అమ్ముతున్న పుచ్చకాయలు

మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 2) : శరీరానికి కావలసినన్ని విటమిన్లు అందించడంతో పాటు పుచ్చకాయ అత్యంత సులువుగా జీర్ణమవుతుంది. పసిపిల్లల నుంచి వృద్దుల దాకా పుచ్చకాయలను అందరూ ఇష్టంగా తింటారు. దీనిలో మూడింట ఒక వంతు క్యాలరీలు మాత్రమే ఉండడం వల్ల శరీరం బరువు పెరిగే అవకాశం లేదు. ఒకవిధంగా పోషకాల గని ఇది. పుచ్చకాయలో 92 శాతం నీరు ఉండడం వల్ల వేసవిలో ఇది శరీరానికి కావాల్సిన చల్లదనాన్ని ఇస్తుంది. దాహార్తి నుంచి రక్షిస్తుంది. 21 శాతం సి-విటమిన్, 18 శాతం ఏ విటమిన్, 5 శాతం పొటాషియంతో పాటు బి- 1, బి-5, బి-6 విటమిన్లు 3 శాతం దాకా ఉంటాయి. దీనిలో క్యాల్షియం నిల్వలు కూడా ఎక్కువే. పుచ్చకాయలో వ్యాధినిరోధక శక్తిని, గుండె ఆరోగ్యాన్ని, కంటి, చర్మం ఆరోగ్యాన్ని పరిరక్షించే కెరటనాయిడ్లు ఉంటాయి. శ్వాసకోశాలను ఆరోగ్యంగా ఉంచడంతో పాటు, కేన్సర్ నిరోధకంగా పనిచేసే బీటా కెరోటిన్లు కూడా అవసరమైన మోతాదులో ఉంటాయి. దీనిలోని లైకోసిన్ చెడు కొలెస్ట్రాల్ను తగ్గించడం ద్వారా రక్తపోటును అదుపులో ఉంచుతుంది. రక్తనాళాలు గట్టి పడి బిగుసుకుపోకుండా కూడా కాపాడుతుంది. మెదడును శక్తివంతంగా మార్చడం ద్వారా మతిమరుపును కలిగించే అల్జీమర్ వ్యాధిని నిరోధిస్తుంది. ఇందులోని సిట్రులిన్ లైంగిక శక్తిని పెంచుతుంది. వృద్ధాప్యంలో వచ్చే కంటి సమస్యలను కూడా నివారిస్తుంది. దీనిలో కుర్ బిటాసిన్-ఇ శరీరంలో వాపులు రాకుండా నివారిస్తుంది. వాటర్ మిలన్ లోని సిట్రులిన్ శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ నిల్వలను పెంచుతుంది. ఇది రక్తనాళాలను విశాలం చేయడం ద్వారా రక్తపోటును తగ్గిస్తుంది. ఇందులోని మెగ్నీషియం, పొటాషియం గుండె ఆరోగ్యానికి తోడ్పడతాయి. దీనిలో సమృద్ధిగా లభించే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో తిరుగాడే హానికారక ఫ్రీర్యాడికల్స్ ను అణచివేయడం ద్వారా ఆరోగ్యానికి మేలు చేస్తాయి. విటమిన్- ఏ సరిపడా ఉండడం వల్ల ఇది చర్మం, కేశ సంరక్షణలో బాగా తోడ్పడుతుంది. ఎండాకాలం జుత్తుకు కావాల్సిన తేమను అందిస్తుంది. పీచుపదార్థం ఎక్కువగా ఉండడం వల్ల ఇది జీర్ణశక్తిని పెంచుతుంది. మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది.


పుచ్చకాయను చూపిస్తున్న సోదరుడు

# భావి భారత పౌరులను తీర్చి దిద్దేది ఉపాధ్యాయులే...

- ఉపాధ్యాయ ఉద్యోగం బాధ్యతాయుతమైనది...
- పీర్జాదిగూడ నగర మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి


ఉపాధ్యాయురాలు రమాదేవి పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న పీర్జాదిగూడ నగర మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ మార్చ్ 02: భావి భారత పౌరులను తీర్చి దిద్దేది ఉపాధ్యాయులేనని, ఉపాధ్యాయ వృత్తి ఎంతో బాధ్యతా యుతమైన హెూదా అని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, పీర్జాదిగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యస్.జీ.టీ శేషం రమాదేవి ఉద్యోగ విరమణ అభినందన సభ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన పదవికి విరామం పొందిన తర్వాత కుటుంబంతో సంతోషంగా తీర్థ యాత్రలు చేయడంతో పాటు సేవకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో విశిష్ట సేవలు అందించి, తన సర్వీస్ లో ఎందరో పేదింటి విద్యార్థుల జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయురాలు శేషం రమాదేవి గారి సేవలు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు, మేడిపల్లి, ఘట్కేసర్ మండల పరిధిలోని ఉపాధ్యాయులు, మేడిపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భావి భారత పౌరులను తీర్చి దిద్దేది ఉపాధ్యాయులే...

- హెల్త్ క్యాంప్ లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి....
- మిరాకిల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్
- పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ మార్చ్ 02: ఉచిత హెల్త్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పీర్జాదిగూడ నగర మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. మిరాకిల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో కమలా నగర్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగి ప్రాథమిక స్థాయిలో వైద్య పరీక్షలు, మెరుగైన వైద్యం తీసుకోవడం వలన అనేక రోగాల భారి నుండి తప్పించుకునే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా మహిళలు తమ కుటుంబానికి అవసరమైన అన్ని రకాల సేవలు అందించి, వారి ఆరోగ్యంను విస్మరిస్తున్నారని అన్నారు. ఇలాంటి



ఉచిత హెల్త్ క్యాంప్‌లో పాల్గొన్న మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

హెల్త్ క్యాంపులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్యామల నర్సింహా, రమేష్, యాదగిరి మిరాకిల్ హాస్పిటల్ ప్రతినిధులు వరప్రసాద్, వైద్యులు పాల్గొన్నారు.

# గిరిజన తండాల అభివృద్ధికి ప్రభుత్వ కృషి

- మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 02):
గిరిజన తండాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల పరిధిలో పోటిగడ్డ తండాలో రూ.5 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా సిసి రోడ్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...
ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో ప్రతి గ్రామాల సిసి రోడ్ నిర్మించింది కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా నాయకులు రవీందర్ నాయక్, స్థానిక నాయకులు గంగ్యా నాయక్, శ్రీను నాయక్, కిషన్ నాయక్, గోపాల్, రాజు, మోహన్, రవి తదితరులు పాల్గొన్నారు.


సిసి రోడ్ పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు


మేడ్చల్ మండల సీనియర్ జర్నలిస్ట్ సంగయ్య కుమారుడు రాజ శేఖర్ వివాహ వేడుకలో పాల్గొన్న మేడ్చల్ మండల ప్రింట్ మీడియా ఉపాధ్యక్షుడు శివకుమార్, ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షుడు గోపాల్, కిరణ్, రాజశేఖర్ లతో పాటు మాజీ మనోహరాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పురం మహేష్ ముదిరాజ్, ఐలేష్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 02)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన మరియు క్రీడల శాఖ కార్యాలయంలో ఆదివారం దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో కే లో ఇండియా సైక్లింగ్ సెంటర్ విద్యార్థులు, కార్యాలయ సిబ్బంది పాల్గొని ఆయన సేవలను స్మరించుకున్నారు. దుద్దిల్ల శ్రీపాద రావు (1935?1999) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్‌గా సేవలందించిన ప్రముఖ రాజకీయ నాయకుడు. మంథని నియోజకవర్గం నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై, 1999లో నక్సల్స్ దాడిలో ప్రాణాలు కోల్పోయారు.జయంతి వేడుకలను జిల్లా యువజన క్రీడల అధికారి గోపాల్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీపాద రావు గారి సమర్థ నాయకత్వం, ప్రజా సేవలు యువతకు ఆదర్శప్రాయం. ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అని పేర్కొన్నారు.

# మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ సోదరుని ఆధ్వర్యంలో ఘనంగా కొమరవెల్లి మల్లన్న కామరాతి కళ్యాణోత్సవం



మోమిన్ పేట్ మేజర్ న్యూస్ (మార్చి 02) :
వికారాబాద్ నియోజకవర్గంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ సోదరుడు ఒగ్గు మాణే య్య యాదమ్మ దంపతుల ఆధ్వర్యంలో శ్రీ కొమరవెల్లి మల్లన్న కామరాతి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ ఒగ్గు లక్ష్మణ యాదవ్ ఒగ్గు శివకుమార్ యాదవ్ మాజీ సర్పంచులు జనార్దన్ రెడ్డి డిసిసి కార్యదర్శి మాణయ్య పెద్ద గొల్ల మల్లయ్య యాదవ్ ఉగ్గేల్లి మాణయ్య వివిధ పార్టీల నాయకులు బంధుమిత్రులు పాల్గొన్నారు.



## తరతరాలుగా భూమిని నమ్ముకున్న

# దళితులకు న్యాయం చేయాలి

● కాంగ్రెస్ సర్కార్ దళిత రైతులకు అసైన్డ్ భూముల పట్టాలు ఇవ్వాలి ● ఎన్నికల్లో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చాలి ● అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య

మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 02)ః తరతరాలుగా భూమిని నమ్ముకున్న దళితులకు అసైన్డ్ భూముల పట్టాలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాలని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య అన్నారు. ఈ మేరకు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 315వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు పాల్గొని అంబేద్కర్ విగ్రహం జ్ఞాన మాల సమర్పించి నివాళులర్పించారు. నత్తి మైసయ్య మాట్లాడు తూ ఆనాడు ప్రభుత్వం దళితులకు ఇచ్చిన భూములను నమ్ముకుని బతుకుతున్న దళితులు తరతరాలుగా అసైన్డ్ భూముల పట్టాల కోసం ఎదురు చూస్తున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దళిత రైతులకు పట్టాలని అందించి సర్వహక్కులు కల్పించాలని అన్నారు. అదేవిధంగా దళితుల అభివృద్ధి కోసం మరిన్ని సంక్షేమ పథకాలం ప్రవేశపెట్టాలని నత్తి మైసయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర భూ సంరక్షణ సమితి అధ్యక్షుడు బుగ్గ మైసయ్య, రాపోలు శ్రీరాములు, గరుగుల యాకయ్య, చిల్ల అంజయ్య, బెక్కం శివ, యేసు రాజు, శ్రీశైలం, సవరపుబయన్న, టిల్లు, తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న నత్తి మైసయ్య

# ఎస్సీల రిజర్వేషన్లు 18 శాతానికి పెంచాలి

● మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మహేష్



చేవెళ్ల, మేజర్న్యూస్(మార్చి 2)ః తెలంగాణలో ఎస్సీల రిజర్వేషన్లు 18శాతానికి పెంచాలని మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మహేష్ డిమాండ్ చేశారు. శనివారం విలేకర్లతో మాట్లా డుతూ.... ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీల కులగణ న ప్రకారం ఎస్సీల జనాభా 18శాతం ఉందని తెలిపిందని, ఎస్సీల రిజర్వేషన్లు పెంచిన తర్వాతే వర్గీకరణ పూర్తిస్థాయిలో చేయాలని డిమాండ్ చేశారు. గత కొంతకాలంగా పాటల, రచన రూపంలో మాలలను దోషులుగా, మనవాదులుగా చిత్రీకరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అదేవిధంగా ఎస్సీల, ఎస్టీల రిజర్వేషన్లు అంటరానితనం ఆధారంగా వచ్చాయని, జనాభా దామాషా, ఆర్థిక, పేదరికం వల్ల రాలేదని, దళితసమాజం గమనించాలన్నారు. సామాజిక ఉద్యమాలలో ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసిన మాలలను ఉద్దేశపూర్వకంగా కించపర్చడం సరికాదన్నారు. ఇప్పటికైన మాలలు, మాల మేధావులు, రాజకీయ నాయకులు, సామాజిక ఉద్యమకారులు, మాలల్లో ఉన్న ప్రతి ఒక్కరు ఆస్థిత్వ పోరాటానికి సిద్ధం కావాలని, మాలల ఉనికి ప్రమాదంలో ఉందన్నారు.

# మాదిగ అమరవీరులకు ఘన నివాళులు



కీసర, మేజర్ న్యూస్ (మార్చి 02)ః మాదిగ రిజర్వేషన్ పోరాట సాధనలో భాగంగా పోరాడి ఆత్మబలిదానాలు చేసుకున్న మాదిగ బిడ్డలకు కీసర మండల ఎంఆర్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. మాదిగ అమర వీరులను స్మరించుకుంటు నివాళులు అర్పించాలని ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఈమేరకు కీసర మండల ఎంఆర్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులు బక్కని కుమార్ మాదిగ, ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్ మాదిగల ఆధ్వర్యంలో రాంపల్లి, కీసర మండల కేంద్రంలో అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఎబిసిడి వర్గీకరణ సాధనే లక్ష్యంగా ఎంఆర్పీఎస్ స్థాపించి 30యేండ్లుగా పోరాడుతున్న యోధుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ ఎబిసిడి వర్గీకరణ చేసేవరకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వం కీసర మండలం నుండి పోరాటం చేస్తామని ఎక్కడ తగ్గేదేలేదని తేల్చిచెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి రామరం సుజాత మాదిగ, మండల కమిటీ ఉపాధ్యక్షులు కంచెమిది సంతోష్ మాదిగ, అధికార ప్రతినిధి గంగి ఆంజనేయులు మాదిగ, కార్యవర్గ సభ్యులు కానుకుంట శ్యామ్ కుమార్ మాదిగ, తిమ్మాయిపల్లి గ్రామశాఖ అధ్యక్షులు తాళ్ళ అరవింద్ మాదిగ, రాంపల్లి ఎంఆర్పీఎస్ కమిటీ అధ్యక్షులు బందెల పరమేష్ మాదిగ, ఉపాధ్యక్షులు మీసాల భాస్కర్ ,ప్రధాన కార్యదర్శి మంచాల నర్సింగరావు మాదిగ, మంచాల మహేందర్ మాదిగ, మీసాల మల్లేష్ మాదిగ , నీరుడు మధుబాబు మాదిగ, సాయి తేజ మాదిగ, గౌతమ్ మాదిగ ,విజయ్ కుమార్ మాదిగ తదితరులు పాల్గొని మాదిగ అమరవీరులకు నివాళులు అర్పించారు.




# రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం



కొడంగల్, మార్చి 2 (మేజర్ న్యూస్): పవిత్ర రంజాన్ మాసం నెలవంక దర్శనమివ్వడంతో ఆదివారం తెల్లవారుజాము నుంచి ముస్లిం సోదరులు దీక్షలు చేపట్టారు. నెల రోజుల పాటు తరావీ నమాజ్ (ప్రత్యేక ప్రార్ధనలు) చేస్తారు. దీంతో మస్జిద్‌లలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఆదివారం సాయంత్రం కొడంగల్ పట్టణంలోని మక్కా, జామే, ఇబ్రహీమియా, మదర్సా దారుల్ ఉలూం మస్జిద్‌లలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు విరమించి ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు.

## కేవలం ఒక వర్గం మెప్పు కోసమే పరీక్షా సమయం

# మార్చివేసిన రేవంత్ సర్కార్

● భారతీయ జనతా పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి అందేలా శ్రీరాములు యాదవ్



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 02):రంజాన్ పండుగ వేళ కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులకు పనివేళల్లో వెసులుబాటు కల్పించిన విషయం తెలిసిందే కాగా తెలంగాణ విద్యాశాఖ డైరెక్టర్ ప్రభుత్వ పాఠశాలలో ఈనెల ఆరవ తేదీ నుండి జరగనున్న పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్ష సమయాన్ని మారుస్తున్నట్లు ఉదయం నిర్వహించవలసిన పరీక్షలు మధ్యాహ్నం 12:15 నిమిషాల నుండి మూడు గంటల 15 నిమిషాల వరకు నిర్వహిస్తామని ఉత్తర్వులు జారీ చేయడం పట్ల భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందేలా శ్రీరాములు యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు స్పందిస్తూ కేవలం ఒక వర్గం మెప్పుకోసం కాంగ్రెస్ ప్రభుత్వం పరీక్షా సమయాన్ని కూడా మార్చేయడం బహుశా దేశ చరిత్రలో ఇదే మొదటిసారి కావచ్చు అని ఏ రాష్ట్రంలోనైనా, ఎక్కడైనా విద్యార్థు లకు పరీక్షలు ఉదయాన్నే నిర్వహిస్తారనీ ప్రస్తుత సర్కార్ కు తెలియదా అన్నారు.కానీ అందుకు భిన్నంగా మన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు బాధాకరమని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా మెజార్టీ పాఠశాలలలో హిందూ విద్యార్థులే అధికంగా ఉంటారని కేవలం ఒకరిద్దరు విద్యార్థుల కోసం మెజార్టీ హిందువుల మనోభావాలను దెబ్బతీయడం సరికాదని అందెల అన్నారు. మండుటెండాలో పాఠశాలకు రావడానికి ఇబ్బందులు పడతారని అన్నారు. వెంటనే రేవంత్ సర్కార్ ఈ ఉత్తర్వులను ఉపసంహరించుకొని రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయాన్నే పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ మహేశ్వర నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ డిమాండ్ చేశారు.

# రెండు బైకులు డీ యువకుడు మృతి



షాబాద్ మేజర్ న్యూస్ ( మార్చ్ 02 ) : షాబాద్ మండల పరిధిలోని మద్దూరు గ్రామ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. షాబాద్ సిఐ కాంతారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం షాబాద్ మండల పరిధిలోని మద్దూరు గ్రామ సమీపంలో బాలాజీ ఫంక్షన్ హాల్ దగ్గర ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొని కొత్తూరు మండలం మల్లాపూర్ తాండాకు చెందిన మెగావత్ నాయిందు(వయసు 27 సం) తండ్రి లేట్ మోహన్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరొక బైక్ పైన ఉన్న కావలి రంజిత్ కుమార్ అతని కొడుకు క్రాంతి కుమార్ కు తీవ్ర గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం శంషాబాద్ లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మృతుని భార్య మెగావత్ రాధిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం డెడ్ బాడీని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# మాజీ స్పీకర్ దుద్ధిళ్ళ శ్రీపాదరావు జయంతి



రంగార్డ్డి జిల్లాప్రతినిధి మేజర్న్యూస్ స్పీకర్ శ్రీ దుద్ధిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టరేట్ ఎఓ సునీల్, జిల్లా పౌర సంబంధాల అధికారి పి.సి.వెంకటేశం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.